
# త్వరలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ






## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య హామీ

## దీక్ష విరమించిన జేఏసి సభ్యులు

**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో నెలకొల్పిన అంబేద్కర్, జగ్జీవన్ రాం ల విగ్రహాలకున్నటువంటి ముసుగులను తొలగించి ఆవిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. విగ్రహాల ముసుగులను తొలగించి ఆవిష్కరణ చేయాలని అఖిల పక్ష జేఏసి పక్షాన గత 17 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న వారికి వెంకటయ్య నిమ్మరసం ఇచ్చి విరమింపచేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల విగ్రహలను ఆవిష్కరణ చేసే క్రమంలో ఎదు-రవుతున్న సాంకేతిక సమస్యల విషయంలో స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి దామోదర రాజనర్సింహ లను సైతం కలిసి పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. విగ్రహాల విషయాన్ని ఆర్టీసీ ఎండి సజ్జనర్ తో మాట్లాడినట్టు చెప్పారు. మంత్రులతో పాటు అధికార వర్గాలతో మాట్లాడి త్వరలో సమస్యకు పరిష్కారం సాధించుకొని మే లోగా విగ్రహాల ఆవిష్కరణ చేసుకుందామన్నారు. ఒక తిమ్మాపూర్ లోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా కూడా మహనీయుల విగ్రహాల విషయంలో సమస్యలొస్తే పరిష్కారించేందుకు సిద్ధమని అన్నారు. అంతకుముందు దీక్షలకు మద్దతు ప్రకటించిన అంబేద్కర్ సంఘాల కార్యదర్శి,టి డి పి రాష్ట్ర నాయకులు దామెర సత్యం, మేడి మహేష్ లు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ విషయం లో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. విగ్రహాలకు ముసుగులు తొలగించాలని కోరుతూ నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి సభ్యులకు అభినందనలు తెలిపారు. పార్టీలకతీతంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్ఫూర్తిని చాటిందని అన్నారు. విగ్రహల ముసుగులను తొలగించడమే లక్ష్యం గా కొనసాగించిన దీక్షలకు సంఘీభావం ప్రకటించి, వెన్ను దన్నుగా నిలిచిన మండలం లోని, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి నాయకులు, సంఘాల ప్రతినిధులు, అన్నీ పార్టీ ల నాయకులకు, మహిళలకు, అన్నీ వర్గాల ప్రజలకు జేఏసి పక్షాన ధన్యవాదములు తెలిపారు. జేఏసి సభ్యులు మాతంగి శంకర్, దుంద్ర రాజయ్య, వంతడుపుల సంపత్, సుగుర్తి జగదీశ్వరాచారి, కనకం రాములు, మేడి అంజయ్య, ఎలుక ఆంజనేయులు, సముద్రాల లక్ష్మణ్, తదితరులకు నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. విశ్రాంత ఉద్యోగి కుమారస్వామి, మాజీ వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్, మాతంగి లక్ష్మణ్, పాశం అశోక్ రెడ్డి, బోయిని తిరుపతి, కామెర వెంకటేష్, కోయడ మురళి, మాచర్ల అంజయ్య, రెడ్డిగాని రాజు, సంగుపట్ల మల్లేశం, రావుల శ్రీనివాస్, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ పోలీసులపై అసంతృప్తి...**

ప్రోటోకాల్ పాటించడం లేదంటూ కరీంనగర్ పోలీసులపై ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేశారు గతంలో వచ్చినప్పుడు ఈరోజు వచ్చినప్పుడు పోలీసులు ప్రోటోకాల్ పాటించడం లేదని రాజ్యాంగ బంధమైన పోస్టుకు విలువ ఇవ్వడం లేదని బక్కి వెంకటయ్య ఆసహానం వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రోటోకాల్ పాటిస్తారని కేవలం కరీంనగర్ పోలీసులే ప్రోటోకాల్ పాటించడం లేదని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా పోలీసుల తీరుపై డిజిపితో సైతం మాట్లాడతానని ఆయన అన్నారు. ఏప్రిల్ 3న జరిగే సమావేశంలో జిల్లా ఎస్పీతో మాట్లాడతానని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా కరీంనగర్ పోలీసులు పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య నేడు దీక్ష శిబిరానికి చేరుకొని , రిలే దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. గత రెండేళ్ల కిందట అప్పటి ఎమ్మెల్యే రసమ-యి బాలకిషన్ బస్టాండ్ ఆవరణలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పారు. ఆ బస్టాండ్ స్థలం ఆర్టీసీ కి సంబంధిం చిన కావడంతో గత రెండేళ్లుగా విగ్రహాలను ఆవిష్కరించకుండా ఆర్టీసీ యాజమాన్యం అడ్డుకుంది . దీంతో మండల జేఏసీ ఆధ్వర్యంలో గత 17 రోజులుగా నిరాహార దీక్ష చేపట్టడంతో.. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, వారి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు . జిల్లా మంత్రి ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ లకు మహనీయుల విగ్రహాలను ఆవిష్కరణ చేయాలం టూ లేఖ లో పేర్కొంటూ, వినతి పత్రాన్ని అందజేసారు. సానుకూ లంగా స్పందించిన వారు విగ్రహాలకు ఉన్న ముసుగును ఏప్రిల్ 14 లోగా తొలగించేందుకు లైన్ క్లియర్ చేశారు . 2 ఏళ్లుగా ముసుగులతో ఉన్న విగ్రహాలకు విముక్తి కలగనుంది. జేఏసీ నాయకులు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వర చారి, దుంద్ర రాజయ్య, మేడి అంజయ్య, ల్యాగాల వీరా రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, సంగుపట్ల మల్లేశం, సముద్రాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆఫీస్‌లో ఇఫ్తార్ విందు



**తిమ్మాపూర్ జనతా న్యూస్ :** ఎల్ఎండి కాలనీలోని మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఇచ్చారు. తిమ్మాపూర్ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తిమ్మాపూర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం మండలాలకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు. సాయంత్రం ముస్లింలు ఇఫ్తారు విందులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపవాస ఉపవాస దీక్షను వదలాగా అధికారులు, నాయకులు ముస్లిమ్స్ కు పండ్లను తినిపించారు. అనంతరం భోజనాలను ఏర్పాటు చేయగా ముస్లింలందరూ స్వీకరించారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ తాసిల్దార్ విజయకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, ఆర్ఐ లు షరీఫ్, అశోక్ నాయకులు సమద్, తాజుద్దీన్, రజాక్ , యూసఫ్, సర్వర్, యూనుస్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు .

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు






జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో 6, 9 తరగతుల విద్యార్థులకు బుధవారం ప్రిన్సిపాల్ మాలోతు సంగీత ఆధ్వర్యంలో సిద్దిపేట షీ టీం, మరియు బెజ్జంకి పోలీసులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెజ్జంకి పోలీసులు , సిద్దిపేట షీ టీం బృందాలు విద్యార్థులకు, ఫోక్సో చట్టం, ఆన్లైన్ బెట్టింగ్, రాష్ డ్రైవింగ్, తెలియని వ్యక్తులతో పరిచయాలు మొదలగు సైబర్ నేరాలతో పాటు, విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీ టీం మెంబర్ మమత, హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, సిద్దిపేట ఏఎస్ఐ కిషన్ పవర్, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, డాక్టర్ బాబు, నరేష్, నగరం శ్రీనివాస్, మాధవి, కనకయ్య, సుగుణ, రమ్య, నజియా, రాజ్యలక్ష్మి, రామంచ రామంచ సంజీవ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్లూరులో ఇఫ్తార్ విందు



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ నల్వాల అనిత స్వామి రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బెజ్జంకి కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ చిన్నాడి గోవర్ధన్ రెడ్డి, గాండ్ల తిరుపతి, కుంభం సతీష్, పులి నారాయణ, గొల్లపల్లి ఎల్లయ్య, కొమ్ము లక్ష్మణ్, కుంభం శ్రీకాంత్, పల్లె అజయ్, బెజ్జంకి శేఖర్, రాగటి మహేందర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన యువ నాయకులు

**ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు.**



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని నరసింహులపల్లి గ్రామానికి చెందిన కుసుంబా రవి కుమారుడు, సాయి ఇటీవల ఆత్మహత్య చేసుకొని చనిపోగా ఎదిగిన కొడుకును కోల్పోయి,దుఃఖ సముద్రంలో ఉన్న కుటుంబాన్ని బుధవారం యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోనే అశోక్, యువ నాయకులు దొడ్ల ప్రశాంత్ లు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి మనోధైర్యం కల్పించి, చనిపోయిన సాయి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ఆత్మహత్యలు చేసుకుని కుటుంబాలను దుఃఖ కూపం లోకి నెట్ట వద్దని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల రామారావు, తిరుపతి, కుసుంబ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారానికి..



## ఇక నిరంతర పోరాటం చేస్తాం

## ఎంత దూరమైనా వెళ్తాం

## హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల స్పష్టీకరణ

**హుజురాబాద్, మార్చి 26 జనతా న్యూస్:** హుజురాబాద్ జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన నివేశన స్థలాల, నివాస గృహాల సమస్య పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తామని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ అన్నారు. బుధవారం హుజరాబాద్ లోని సాయి రూప గార్డెన్లో ఏర్పాటుచేసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్టులు గత 30 ఏళ్లుగా నివేషణ స్థలాల కు నోచుకోలేదని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో జర్నలిస్టులు జీవితాలు గడుపుతున్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులో సమాజం కోసం పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలను వెలికితీస్తూ అవినీతిని ఎండగడుతున్నారని ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుతం జర్నలిజం ఒక సమస్యగా మారిందని అయినప్పటికీ.. మొక్కవోని ధైర్యంతో సమాజం కోసం నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. గత 25 ఏళ్లుగా జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం పోరాడుతున్నప్పటికీ ఇంకా అడుగడుగునా సమస్యలు ఎదుర్కోవడం అత్యంత విచారకరమని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధిని జర్నలిస్టులు కాంక్షిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండాల్సిన బాధ్యత అటు ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులపై ప్రజలపై ఉందని వారన్నారు. గడచిన 25 ఏళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గత ప్రభుత్వంలో హుజురాబాద్ కేసీ క్యాంపులో ప్రభుత్వ భూమిలో ఇళ్ల పట్టాలు పొందామని, వాటిలో నిర్మాణం కూడా పూర్తి చేసామన్నారు. ప్రభుత్వం రెవెన్యూ శాఖ అధికారికంగా పట్టాలు ఇచ్చిందని అన్నారు. కానీ కొందరు కాంగ్రెస్ నాయకుడు కావాలని కక్షపూరితంగా కుట్రతో నివేషన స్థలాలపై కేసు వేశారని అన్నారు. నిరుపేద జర్నలిస్టులకు పట్టాలు ఇస్తే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నివేషన స్థలాల కోసం పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నామని ఆందోళనలు కూడా నిర్వహించామని కానీ ఎలాంటి ఫలితం కనిపించలేదని కాయిత రాములు కామణి రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. చివరి ప్రయత్నంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని కలిసి తమ ఆవేదన తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నివేషన స్థలాలపై ఉన్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో మరో మారు సంప్రదింపులు చేస్తామని, సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీని కళారవళి అసోషియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోరెం సుధాకర్ రెడ్డి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, మక్సుద్, భరణి కుమార్, పిల్లల సతీష్, వేల్పుల సునీల్, ముషకే శ్రీనివాస్, కేదాసి శ్రీధర్, కుమార్, పబ్బ తిరుపతి, మహేష్, సత్యరాజ్, పోతరాజు సంపత్, కుడికాల సాయి, కేశబోయిన స్వామి, సమ్మెట సతీష్, బొడ్డు శ్రీనివాస్, తాటిపాముల దేవేందర్, అజీమ్, బాబు, రాజు, కళా రవళి అసోసియేషన్ నాయకులు విష్ణుదాస్ గోపాలరావు, జేఏసీ ప్రతినిధి వంగల హనుమంత్, నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు, ప్రముఖ వాయిద్య కళాకారుడు కన్నన్ దూరే రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం



జనత న్యూస్, చిగురుమామిడి: మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ, డా. అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించాలని, ఈ సూత్రాలతో దేశవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేయాలని, రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, జిల్లా ఫోరం లీడర్ గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు పూలు సప్న, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోడిగే పరశురాములు, ఎండీ కుతుబుద్దీన్, ఓరుగంటి భారతీదేవి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతల మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే పరశు రాములు, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు వంగర మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, పూదరి వేణు, చింతపూల నరేందర్, గాదపాక సునీల్, వంటకాల సంపత్ రెడ్డి, సంపత్ యాదవ్, తేలు వెంకన్న, వంగ కనకయ్య, ఎలగందుల లక్ష్మణ్, వడియాల సుధాకర్ రెడ్డి, మాచమల్ల రమణయ్య, నరాల రాజయ్య, పీచు మల్లారెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రజలంతా సేంద్రియ ఆహారాన్ని అలవాటు చేసుకోవాలి

## కొత్తపల్లిలో రైతు వారదిని ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కొత్తపల్లి, జనతా న్యూస్ : సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యంతో పాటు పోషకాలను అందిస్తాయని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు వారది కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దేశ విదేశాల్లోని ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ... సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ ఎరువులను పండించే రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని చెప్పారు. ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలామందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా ఆయుష్షును సైతం ప్రభావితం చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాల్ నిర్వాహకులు మధు, ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

